దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 236 | బుధవారం 02. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## థర్మల్ కేంద్రాలకు బొగ్గు కొరత రావొద్దు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

దేశంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలు తమ తో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన దేశవ్యాప్త ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థల ఉన్నతాధికారులతో బొగ్గు సరఫరా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలోని 28 థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆయా కేంద్రాలకు బొగ్గు సరఫరా చేసే ప్రభుత్వ సంస్థలు తక్షణమే స్పందించి, ఎటువంటి కొరత తలెత్తకుండా రవాణాను పెంచాలని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ కూడా తనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు ఎప్పటిలాగే నిరంతరాయంగా బొగ్గును అందించాలని సూచించారు. సింగరేణి సంస్థ చైర్మన్ ఉ ఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ.. ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సంస్థ ఇప్పటికే తగినంత బొగ్గును సరఫరా చేస్తోందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మునుముందు కూడా కొరత లేకుండా కృషి చేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి డైరెక్టర్ గౌతమ్ పోట్రు, ఈడీ బి.వెంకన్న, జీఎం శ్రీనివాస్, కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.



## కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులను కలవలేదా?

హైదరాబాద్:(తెలంగాణ వాణి)
తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత నిజామాబాద్ సభలో చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి స్పందించారు. భీమ్‌గల్ మండలం లింబాద్రిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "కవిత మధ్యలో వచ్చారు.. మధ్యలోనే వెళ్లారు. కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉంది నేనా? పార్టీని వదిలెల్లిన కవితనా? నేను కాంగ్రెస్‌లో చేరడానికి ఎవరితోనూ మంతనాలు జరపలేదని నరసింహస్వామి సాక్షిగా చెబుతున్నా. రహస్యంగా కాంగ్రెస్ నాయకులను కలవలేదని ఆమె చెప్పగలరా? మొదటి నుంచి బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులను కవిత టార్గెట్ చేస్తున్నారు. మాపై నిరాధార ఆరోపణలు చేసి మా పార్టీని బలహీనపర్చి, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఆమె వ్యవహరిస్తున్నారు" అని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు.

## కాంగ్రెస్ గూండాలు అరాచకాలు

తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ శ్రేణుల దాడికి గురైన బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించేందుకు వెళు_న్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరెస్టయిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి సంఘీభావం తెలిపినట్లు నితిన్ నబీన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు పాల్పడుతూ భౌతిక దాడులు చేసినప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగం, బాధితులకు అండగా నిలిచేందుకు బీజేపీ నేతలు వెళ్తుంటే మాత్రం అరెస్టులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పే నీతులన్నీ కేవలం బూటకమని, ప్రజలను మభ్యపెట్టే నాటకాలని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సాగుతున్న ఈ నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని తన ట్వీట్‌లో నితిన్ నబీన్ హెచ్చరించారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తాం

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్
- అన్ని శాఖలు సమన్వయంతో కలసి పనిచేయాలి
- గణేష్ ఉత్సవ వేడుకలు-2026 ఉన్నతస్థాయి సన్నాహక సమన్వయ సమావేశం
- ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తోంది
- మండపాల నిర్వాహకులు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**తొలి సమయం హైదరాబాద్**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ అన్నారు. వచ్చే గణేష్ నవరాత్రి ఉత్సవాలను హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో ఘనంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కలసి పనిచేయాలని మంత్రి సంబంధిత శాఖల ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో మంత్రి గణేష్ ఉత్సవ వేడుకలు–2026 ఉన్నతస్థాయి సన్నాహక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తోందని, మండపాల నిర్వాహకులు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకుని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో సుమారు 47 సంవత్సరాలుగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాల సంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకుని, గత అనుభవాల్లో ఎదురైన సమస్యలు, లోపాలను ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఉత్సవాలు, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్,



నవీన్ యాదవ్, రఘువీర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి; డీజీపీ సీవీ ఆనంద్, ఏడీజీపీ మహేష్ భగవత్, పోలీస్ కమిషనర్లు సజ్జనార్, రమేష్, సుమతి, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్; సర్ఫరాజ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్లు కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి; పాల్గొన్నారు



## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు
- పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ
- 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు.
- ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదు
- అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదన్నారు.
- ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు.
- షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రజలను మోసం చేస్తున్నారు



- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- "ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 40లక్షల మంది యువత ఇబ్బందులు
- సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు వేధిస్తున్నాయి.
- సమస్యలపై ప్రశ్నిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొక్కుతున్నారు.
- రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారు.
- రాష్ట్రంలో 22లక్షల మంది రైతులు మోసపోయారు.
- వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఇస్తామన్నారు..
- కానీ, ఇప్పటి వరకు ఇవ్వలేదు"

## ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదు

- ఉగ్రవాదాన్ని ఎగదోసే దాయాది పాకిస్థాన్‌కు భారత్ ఎప్పటికప్పుడు గట్టి హెచ్చరిక
- కిర్గిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా ప్రధాని మోదీ గట్టి సందేశం
- ఉగ్రవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి
- ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదు
- "తీవ్రమైన అంశాలపై అందరిదీ ఒకే మాట ఉండాలి.
- ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తూ, ఉగ్రమూకలకు ఆశ్రయం కల్పించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలి.



## చర్యకు మించి ప్రతి చర్యలు

### యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

### బిజెపి కార్యాలయ రక్షణపై పోలీసుల నిర్లక్ష్యం

### బండి సంజయ్



**తొలి సమయం హైదరాబాద్** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మిగతా 2లో..

## జిల్లాల్లోనూ ఐవీఎఫ్ సేవలు

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలు

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**తొలి సమయం హైదరాబాద్**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆయా జిల్లాలకూ దశలవారీగా ఐవీఎఫ్ సేవలు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక మిగతా 2లో..



## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు హౌస్ అరెస్టు

హైదరాబాద్ తెలంగాణ వాణి)
భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తార్నాకలోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడి నివాసానికి వెళ్లనున్నట్టు ప్రకటించడంతో ఆయన్ను గృహనిర్బంధం చేసినట్టు పోలీసులు తెలిపారు. నల్గొండ జిల్లాలో నిన్న భాజపా, కాంగ్రెస్ శ్రేణుల మధ్య పరస్పరం దాడులు జరిగాయి. నల్గొండలో మంత్రి కోమటి రెడ్డి కార్యాలయంపై భాజపా కార్యకర్తలు కోడిగుడ్ల దాడి చేయగా.. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశారు.

## తెలంగాణ భవితకు కొత్త బాట

### గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

### ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో తెలంగాణ కీలక ఒప్పందాలు

### 'తెలంగాణ రైజింగ్'కు మరో ముందడుగు



హైదరాబాద్ తెలంగాణ వాణి) హైదరాబాద్‌ను దేశంలోనే అతి పెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం బ్రిటన్, అమెరికాలో పర్యటించింది. ఆగస్టు 19 నుంచి 29 వరకు జరిగిన ఈ పర్యటనలో మిగతా 2లో..

## 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్‌కు బిగ్ రిలీఫ్.. సింగిల్ బెంచ్ ఆర్డర్‌పై డివిజన్ బెంచ్ స్టే!

**తొలి సమయం హైదరాబాద్**
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనను కమిషనర్ బాధ్యతల నుంచి వెంటనే తప్పించాలంటూ గతంలో సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. గతంలో విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్, 'హైడ్రా' ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుంటూ ఆ స్థానంలో డీజీ హోదా కలిగిన ఉన్నతాధికారిని నియమించాలని భావించింది. అందులో భాగంగానే రంగనాథ్‌ను వెంటనే ఆ పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును తీవ్రంగా పరిగణించిన కమిషనర్ ఏవీ రంగనాథ్, ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ వెంటనే హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. తన నియామకం, సింగిల్ బెంచ్ ఆదేశాల్లోని అంశాలపై పిటిషన్ దాఖలు చేశారు.

## వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు



- బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- టీజీ ఆర్టీసీ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది
- ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం
- ప్రయాణికులకు వసతులు, ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు
- త్వరలోనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తాం
- రోజుకు 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుస్తున్నారు
- ఎంత ఒత్తిడి పడినా రాజీపడకుండా సేవలు అందిస్తున్నాం
- పీఎం ఈ డ్రైవ్ కింద మరో 2200 ఎలక్ట్రిక్ బస్సులు చేస్తున్నాం
- మేము వచ్చాక పారదర్శకత కోసం రాష్ట్రంలో చెక్ పోస్టులను ఎత్తివేశాం
- ప్రతి జిల్లాకు ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ ను ఏర్పాటు చేశాం
- ప్రజల ఆత్మగౌరవానికి అనుగుణంగా టీఎస్ స్థానంలో టీజీ పేరును తీసుకువచ్చాం

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు
- దీనికి విద్యార్థుల భవిష్యత్తే ప్రత్యక్ష సాక్ష్యం
- "ప్రతిపక్షాలపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఉన్న శ్రద్ధ
- క్షేత్రస్థాయిలో పిల్లలు పడుతున్న గోస మీద ఎందుకు లేదు?
- కష్టపడి చదువుకున్నా సర్టిఫికెట్లు చేతికి రాక..
- అటు ఉద్యోగాలకు, ఇటు పైచదువులకు వెళ్లలేక వారు దిక్కుతోచని స్థితి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.
- తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## కంబాలపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవిరాథోడ్.



**తొలి సమయం మహబూబాబాద్, సెప్టెంబర్.01**
'ఆశ డే 'కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవిరాథోడ్ కంబాలపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో హాజరు రికార్డలను పరిశీలించి మరియు ఆశ ల రికార్డలను పరిశీలించి గర్భిణీ స్త్రీ ల నమోదు, ప్రమాదకార గర్భిణీ స్త్రీ ల ను గుర్తించి వారిని డాక్టర్ పర్యవేక్షణలో ఆరోగ్య సేవలు అందిచలని,0-5సంవత్సరాల వారికి వ్యాధి నిరోధక టీకాలు అందరికి అందె టట్లు చూడాలని,14-15 సంవత్సరాలవారికీ హ్రూం వ్యాధి నిరోధక టీకా వలన స్త్రీలకు రాబోయే క్యాన్సరు లను నిరోధకముగా పనిచేస్తుందని అశలకు అవగాహన కల్పించి, కాలనుగుణముగా వచ్చే వ్యాధులలో జ్వరంలను ఇండ్ల సర్వే చేసి, చికిత్స అందించాలి. లార్వా ల ను తొలగించడం మరియు దోమలు నివారణ చర్యలు అనగా అంబెట్ స్ప్రే గ్రామ పంచాయతీ సమన్వయము తో పరిశుభ్రం పాటించాలని అవగాహనా కార్యక్రమం లు ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమం లపై సమీక్షించి,లక్ష్యాలు సకాలంలో సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వీరజిత, డాక్టర్. శివకుమార్, పీహెచ్ సి డాక్టర్. సుధీర్ మరియు వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు మరో గురుతర బాధ్యత.

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా డా. సతీష్ యాదవ్.

**తొలి సమయం, హైదరాబాద్; సెప్టెంబర్, 01:**
అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్కు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. అఫ్జల్ చేతుల మీదుగా సతీష్ యాదవ్ అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జల్ మాట్లాడుతూ, తొలుత రెండు నెలల పాటు రంగారెడ్డి జిల్లా బాధ్యతలు అప్పగిస్తున్నామని, అనంతరం రాష్ట్రస్థాయిలో పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో



బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. అఫ్జల్, జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు, పీడిత వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. అఖిలపక్ష ఐక్యవేదికను రాష్ట్రస్థాయిలో విస్తరించేందుకు త్వరలో అన్ని జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తామని, అదేవిధంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్‌ను కూడా విస్తృతంగా బలోపేతం చేస్తామని సతీష్ యాదవ్ తెలిపారు.

## ఊకె శిరీష హత్య కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలి.

### పాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి. పి .వై .ఎల్. రాష్ట్ర నాయకుడు మోతీలాల్.



**తొలి సమయం, కొమరారం;సెప్టెంబర్, 01:**
ఊకె శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు సన ఉల్లాఖాన్‌ను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వాంకుడోతు మోతీలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు మండలం కొమరారం గ్రామం కోరం వారి గుంపులో మంగళవారం ఊకె శిరీష హత్యను నిరసిస్తూ టార్చిలైట్‌తో నివాళులర్పించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సింగ్‌గా పనిచేస్తున్న ఆదివాసీ యువతి శిరీష హత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందన్నారు. కేసును త్వరగా విచారించేందుకు పాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం ఒక ఉద్యోగం, తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం కొనసాగితే పి. వై. ఎల్. ఆధ్వర్యంలో ఆదివాసీలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు నాలి కృష్ణయ్య దొర, కుంజా నర్సయ్య పటేల్, ఇర్ప భద్రయ్య, కుంజా పాపయ్య, వజ్జ రాంబాబు, కోరం క్రిష్ణ, కోరం కిషోర్ తదితరులు, స్థానిక ఆదివాసీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రాజ్య తండలో కొత్త విద్యుత్ లైన్ల పనులకు శ్రీకారం.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 01:**
గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరిచే చర్యల్లో భాగంగా మామిడిగుండాల గ్రామపంచాయతీ పరిధిలోని రాజ్య తండలో కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ ఎట్టి రమణ ఆధ్వర్యంలో మంగళవారం ఈ పనులను ప్రారంభిం చారు.మామిడిగుండాల, చాపలవారి గుంపు, మేడికుంట, బోటి గుంపు గ్రామాల్లో కొత్త విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధారావత్ రవి, లైన్ ఇన్‌స్పెక్టర్ చందు, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు ధారావత్ నందులాల్, సువర్ణపాక ప్రభాకర్, ఎట్టి వీరభద్రం, రెండో వార్డు సభ్యులు సువర్ణపాక రాజేష్, ధారావత్ బాలాజీ, బిక్షం, శీను, బుక్య హసేన్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న 'పెన్షన్ విద్రోహ దినం'గా ఉద్యోగుల భారీ నిరసన

- సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలి
- రెండవ పీఆర్సీ ప్రకటించాలి
- పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి




**మహబూబాబాద్, సెప్టెంబర్ 1:**
ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి ఆర్థిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం (OPS)ను పునరుద్ధరించడంతో పాటు, జూాను తక్షణమే రద్దు చేయాలని,డిమాండ్ చేస్తూ రాష్ట్ర టిజిఈ జాక్ లు మేరకు మహబూబాబాద్‌లో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 1వ తేదీని రాష్ట్రవ్యాప్తంగా 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగి తన జీవితంలో అత్యంత విలువైన కాలాన్ని ప్రభుత్వ సేవకు అంకితం చేసి, ప్రజలకు సేవ చేసిన అనంతరం పదవీ విరమణ పొందే సమయంలో అతని కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే సిపిఎస్ విధానం కారణంగా పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు స్థిరమైన ఆర్థిక భద్రతపై అనిశ్చితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఓపిఎస్ పునరుద్ధరణే ఉద్యోగుల ప్రధాన డిమాండ్ -- టిజిఈ జాక్ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్..**

జాక్ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు తమ జీవితంలో అత్యంత విలువైన సంవత్సరాలను ప్రభుత్వ సేవకు అంకితం చేస్తున్నారని, అలాంటి ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన, భద్రమైన జీవితం కల్పించేందుకు ఓ పి ఎస్ ఎంతో కీలకమన్నారు. సిపిఎస్ విధానం ఉద్యోగుల్లో భవిష్యత్తుపై ఆందోళనకు కారణమవుతోందని తెలిపారు.
ఉద్యోగుల పెన్షన్ భద్రత విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని సీ పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి -- TGEJAC కన్వీనర్ మహమ్మద్ రఫీ**

౦+జుజీూజ కన్వీనర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, ఉద్యోగుల భవిష్యత్తు భద్రతతో పాటు ప్రస్తుత ఆర్థిక సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. CPSను రద్దు చేసి ూూను పునరుద్ధరించడంతో పాటు, ఉద్యోగులకు సంబంధించిన రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు.
అలాగే ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను తక్షణమే ప్రకటించి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సానుకూలంగా స్పందించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ...**

ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగి భవిష్యత్తుకు భద్రత మాత్రమే కాకుండా, జీవితాంతం ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగికి లభించాల్సిన సామాజిక భద్రత అని పేర్కొన్నారు. ఉద్యోగి పదవీ విరమణ అనంతరం తన కుటుంబ అవసరాలు, పిల్లల బాధ్యతలు, వృద్ధాప్య జీవితం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని అన్నారు. రెండవ పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయడం, పెండింగ్ డీఏలను విడుదల చేయడం, ఉద్యోగులకు రావాల్సిన ఇతర ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించడం ద్వారా ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.
ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించకపోతే, రాష్ట్ర TGEJAC పిలుపు మేరకు భవిష్యత్తులో చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పనిచేస్తాయని నాయకులు స్పష్టం చేశారు.

**ఉద్యోగుల ఐక్యతతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తాం**

ఉద్యోగుల భవిష్యత్తు భద్రత, పెన్షన్ హక్కు, న్యాయమైన ఆర్థిక ప్రయోజనాల సాధన కోసం చేపట్టిన ఈ ఉద్యమాన్ని ఉద్యోగులు ఐక్యంగా ముందుకు తీసుకెళ్తారని నాయకులు తెలిపారు. జూూ రద్దు -- OPS పునరుద్ధరణ, రెండవ పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం అవసరమైనంత వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ. మురళీకృష్ మహమ్మద్ ఫెరోజ్ బి. రమేష్ వేల్పుల శ్రీనివాస్ మైస రోహిత్ జి. ప్రసాద్ లక్ష్మి బి. వెంకన్న దేవేందర్ రాజు మైసా నాగయ్య వి. సత్యనారాయణ , కిరణ్ సింగ్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేకల దొంగల ముఠా అరెస్ట్

- పోలీసుల వాహన తనిఖీల్లో చిక్కిన నలుగురు..
- కానిస్టేబుల్‌ను ఢీకొట్టేందుకు యత్నం
- కారులో కుక్కి తరలిస్తున్న ఏడు మేకలు స్వాధీనం..
- హోండా అమేజ్ కారు, మూడు సెల్‌ఫోన్లు సీజ్
- మరిపెడ పోలీసులను అభినందించిన

**జిల్లా ఎస్పీ శబరిష్ పి. ఐపీఎస్, తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్**





**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ: సెప్టెంబర్ 1**
రాత్రివేళల్లో కారులో సంచరిస్తూ ఇళ్ల వద్ద కట్టేసిన మేకలను అపహరించి కారులో కుక్కి తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను మరిపెడ పోలీసులు పట్టుకున్నారు. వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వేగంగా వెళ్తున్న కారును పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా.. నిందితులు కారును ఆపకుండా వేగంగా దూసుకెళ్లడమే కాకుండా పోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. అప్రమత్తమైన కానిస్టేబుల్ పక్కకు తప్పుకోవడంతో ప్రాణాపాయం తప్పి, చేతికి గాయాలయ్యాయి. అనంతరం పోలీసులు చాకచక్యంగా కారును వెంబడించి అడ్డుకుని నలుగురు నిందితులను అరెస్టు చేశారు.
మరిపెడ సీఐ ఎల్. పవన్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో పెట్రోలింగ్‌లో భాగంగా మరిపెడ రాజీవ్ సెంటర్ వద్ద ఎస్ఐ గంద్రాతి సతీష్, కానిస్టేబుల్ జి. రవితేజ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కురవి వైపు నుంచి మరిపెడ వైపు ఓ తెల్లని హోండా అమేజ్ కారు అత్యంత వేగంగా వచ్చింది. కారు ముందు, వెనుక నంబర్ ప్లేట్లకు గుడ్డలు కట్టి నంబరు కనిపించకుండా చేయడంతో పోలీసులకు అనుమానం వచ్చింది.
పోలీసులు కారును ఆపేందుకు ప్రయత్నించినా డ్రైవర్ ఆపకుండా వేగంగా దూసుకెళ్లాడు. దీంతో పోలీసులు వాహనాన్ని వెంబడించారు. సుమారు 150 కిలోమీటర్ల వేగంతో మరిపెడ పట్టణం నుంచి కార్గిల్ సెంటర్, సూర్యాపేట రోడ్డువైపు వెళ్లిన కారు.. అక్కడి నుంచి మళ్లీ మరిపెడ వైపు మలుపు తీసుకుని తిరిగి సూర్యాపేట హైవేపైకి చేరుకుని సూర్యాపేట వైపు దూసుకెళ్లింది.
పోలీసు వాహనం సైరన్ మోగిస్తూ, హారన్ కొడుతూ కారును నిలిపేందుకు ప్రయత్నించినా నిందితులు పట్టించుకోలేదు. కారులో అనుమానాస్పద వస్తువులు ఉండటంతోపాటు నంబర్ ప్లేట్లను గుడ్డలతో కప్పి ఉంచడం పోలీసుల అనుమానాలను మరింత బలపరిచింది. అంతేకాకుండా ఇంతటి వేగంతో హైవేపై ప్రయాణిస్తే ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొట్టి ప్రమాదం జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఎలాగైనా కారును అడ్డుకోవాలని నిర్ణయించారు.ఈ క్రమంలో తానంచర్ల గ్రామ శివారులో ఎస్ఐ సతీష్ పోలీసు వాహనాన్ని నిందితుల కారుకు ముందుగా ఉంచి నిలిపేందుకు ప్రయత్నించారు. నిందితులు కారును కొద్దిసేపు నెమ్మదించడంతో పోలీసు వాహనం వెనుక సీటులో ఉన్న కానిస్టేబుల్ జి. రవితేజ కుడివైపు డోర్ తెరిచి కిందకు దిగారు. డ్రైవర్‌ను కారు దిగి రావాలని చేతితో సంకేతం ఇచ్చారు. అయితే నిందితులు ఒక్కసారిగా కారును వేగంగా ముందుకు నడిపిస్తూ కానిస్టేబుల్ రవితేజపైకి దూసుకెళ్లారు.
అప్రమత్తమైన కానిస్టేబుల్ పక్కకు తప్పుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే కారు తగలడంతో ఆయన కుడి చేతికి గాయమైంది. వెంటనే పోలీసు అధికారులు గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆయన అప్రమత్తంగా వ్యవహరించకపోయి ఉంటే కారు ఢీకొని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండేదని పోలీసులు తెలిపారు.
అనంతరం పోలీసులు మరోసారి గట్టి హెచ్చరికలు జారీ చేయడంతో నిందితులు కొంతదూరం వెళ్లి తానంచర్ల గ్రామ శివారులో కారును నిలిపారు. పోలీసులు కారును తనిఖీ చేయగా నలుగురు వ్యక్తులు ఉండగా.. వారి మధ్యలో ఏడు మేకలను కుక్కి తరలిస్తున్నట్లు గుర్తించారు. మేకలపై ఇద్దరు వ్యక్తులు కాళ్లతో తొక్కుతూ కూర్చున్న పరిస్థితిని చూసి పోలీసులు అవాక్కయ్యారు.మేకలు ఎక్కడివి? కారును ఎందుకు ఆపకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించారు? అనే విషయాలపై పోలీసులు నిందితులను ప్రశ్నించగా.. వారు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానం మరింత బలపడింది. పోలీసుల వద్ద ఉన్న ట్యాబ్, పాపిలాన్ డివైజ్ ద్వారా నిందితుల వేలిముద్రలను పరిశీలించారు. విచారణలో భూక్యా జగదీష్‌పై గతంలో భూర్గంపాడు, నర్సంపేట, డోర్నకల్, ములకలపల్లి, దుగ్గొండి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదు కేసులు ఉన్నట్లు గుర్తించారు. మరో నిందితుడు లావుడియా శ్రీధర్‌పై రెండు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**మేకల దొంగతనమే ప్రధాన లక్ష్యం**

పోలీసుల విచారణలో నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఒడ్డురామారం గ్రామానికి చెందిన వారిగా తేలింది. నలుగురూ కలిసి హోండా అమేజ్ కారులో కురవి, మరిపెడ ప్రాంతాల్లో రాత్రివేళల్లో తిరుగుతూ మేకలు, గొర్రెలను దొంగతనం చేస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సీఐ తెలిపారు.
ఇదే క్రమంలో ఎల్లారిగూడెం గ్రామంలోని ఓ ఇంటి వద్ద ఉన్న మేకలను దొంగతనం చేసి కారులో కుక్కి తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారని వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి కష్టపడకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మేకల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

**నిందితుల వివరాలు**

1. భూక్యా జగదీష్ (33) -- తండ్రి రాములు, వ్యవసాయం, ఒడ్డురామారం గ్రామం, పూసుగూడెం పంచాయతీ, ములకలపల్లి మండలం.
2. ధారావత్ అశోక్ -- తండ్రి రాములు, కారు డ్రైవర్, ఒడ్డురామారం గ్రామం, పూసుగూడెం పంచాయతీ, ములకలపల్లి మండలం.
3. భూక్యా ప్రసాద్ (25) -- తండ్రి సక్కు, కూలీ, ఒడ్డురామారం గ్రామం, పూసుగూడెం పంచాయతీ, ములకలపల్లి మండలం.
4. లావుడియా శ్రీధర్ (28) -- తండ్రి బాలు, తాపీ మేస్త్రీ, ఒడ్డురామారం గ్రామం, పూసుగూడెం పంచాయతీ, ములకలపల్లి మండలం.

**రూ.లక్ష విలువైన మేకలు స్వాధీనం**

నిందితుల నుంచి సుమారు రూ.లక్ష విలువైన ఏడు మేకలు, ఒక హోండా అమేజ్ కారు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ ఎల్. పవన్‌కుమార్ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్, కానిస్టేబుల్ జి. రవితేజతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి. ఐపీఎస్, తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్ అభినందించారు. రాత్రివేళల్లో అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# అంతర్గత రోడ్ల అభివృద్ధి చేయాలి

**సిపిఐ (ఎం) శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య**

**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ సెప్టెంబర్ 1**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పరిధిలో మర్రిగూడెం, బోడతండ, పత్తి కుంటతండా, తదితర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్ల ను అభివృద్ధి చేయాలని సిపిఐ (ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలోని పలు ఏరియాలను వారు సందర్శించారు. స్థానికులు ప్రజలు ఫిర్యాదు మేరకు ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని ఉప్పలయ్య పేర్కొన్నారు. ముఖ్యంగా పత్తి కుంట తండా గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సిసి రోడ్ల అభివృద్ధి జరగకుండా నిర్లక్ష్యం చేశారని ఉప్పలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీ, మర్రిగూడెం ప్రాంతంలో కొన్ని ఏరియాలలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా సైడ్ కాలువలు, అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు. ఎర్ర వెంకన్న, నందిపాటి వెంకన్న, జిన్నా లచ్చయ్య, సైదులు, కామిడ్ల వెంకన్న, ఉపేందర్, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.



తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం! గమనం!!



## శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలి

### బంజారా సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన



**తొలిసమయం, కొత్తగూడెం, సెప్టెంబర్ 1**
: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఊకె శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి కొత్తగూడెం పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యను పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. గిరిజన యువతుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన పరిహారం, భద్రత కల్పించాలని నాయకులు కోరారు. నిందితులకు కఠిన శిక్ష పడే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజా, బానోత్ రమేష్, లావుడియా సత్యనారాయణ, భట్టు మంజుల, మాలోత్ గంసి, బుక్య హిరణ్య, బంజారా జర్నలిస్టులు మాలోత్ అశోక్, బానోత్ రాందాస్, రామారావు, కోటి, భరత్, హనుమంతు, మురళీకృష్ణ, రమేష్, మురళి, వినోద్, భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ పాషా ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి రాజేష్

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 1:**



కేసముద్రం మండల కేంద్రంలోని గౌడ సంఘం ఫంక్షనాల్లో మంగళవారం టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ పాషా, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి రాజేష్ అలియాస్ సన్నీ, కార్యదర్శిగా గొట్టం లక్ష్మణ్, కోశాధికారిగా చాపల మధును ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో టాక్సీ డ్రైవర్లు, వాహన యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రధాన కార్యదర్శి



మద్దూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మద్దూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్‌తో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్‌దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించారు.

## ఇటుకలు, సిమెంట్ కట్టడాలు కాదు..

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం--2026పై ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్(ఐకాప్)ను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ఈ రోజు ప్రారంభించారు. హైదరాబాద్ గగన్‌మహల్‌లోని ఏవీ కాలేజ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. పోషకాహారంపై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన సీబీసీని డాక్టర్ లక్ష్మణ్ అభినందించారు. ఈ ప్రదర్శన.. సమాచారాన్ని అందించడంతో పాటు ఆలోచనలను రేకెత్తించే అంశాలతో ఆకట్టుకుందని అన్నారు. ఇది తనకూ కొత్త విషయాలను నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో పోషకాహార ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. "దేశ నిర్మాణమంటే ఇటుకలు, సిమెంటు, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రితో కట్టడాలు నిర్మించడం మాత్రమే కాదు. చిన్నారులను ఆరోగ్యవంతులుగా, దృఢంగా తీర్చిదిద్దడమే నిజమైన దేశ నిర్మాణం. దృఢమైన చిన్నారులతోనే దృఢమైన భారత్, ఆరోగ్యవంతమైన భారత్ రూపుదిద్దుకుంటుంది" అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పోషకాహార అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత క్రియాశీల కార్యకర్తలుగా, భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. సరైన పోషకాహారంపై తల్లిదండ్రులు, చిన్నారులు, ముఖ్యంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రజా సంబంధాల కార్యక్రమాలను విద్యార్థులు ప్రాజెక్టుగా చేపట్టేలా కళాశాల యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. రక్తహీనత, తక్కువ బరువు, అధిక బరువు, ఊబకాయం, ఎదుగుదల లోపం వంటి సవాళ్లపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

# పద్మశాలీలు సంఘటితంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- ప్రభుత్వ విప్ డా. జాటోత్ రామచంద్రు నాయక్
- వలస బాటలో కష్టాలు పడి తెలంగాణకు చేరిన పద్మశాలి బిడ్డలం
- జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న భావోద్వేగం







**తొలి సమయం - దంతాలపల్లి (నర్సింహులపేట), సెప్టెంబర్ 01:**
చేనేతను నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలి సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సంఘటితంగా ముందుకు సాగితేనే హక్కులు, అవకాశాలు సాధ్యమవుతాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సోమవారం జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. రామచంద్రు నాయక్ గారికి పద్మశాలి సంఘం జిల్లా, మండల నాయకులు పూలమాలలు వేసి, పసుపు కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన వేదికపై ఉన్న మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బసవేశ్వరుడు, మార్కండేయ మహర్షి చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలి సమాజం దేశానికే వస్త్రాలను అందించిన గొప్ప చరిత్ర కలిగిన సమాజమన్నారు. చేనేత కార్మికుల కష్టం, వారి జీవన స్థితిగతులు తనకు తెలుసని, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, ఆధునిక మగ్గాల పంపిణీ, రుణ సహాయం, వర్క్ షెడ్ నిర్మాణం వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పద్మశాలి యువత కేవలం చేనేతపైనే ఆధారపడకుండా, చదువు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కుల సంఘాల్లో చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి అందరూ సంఘటితంగా, ఐక్యంగా పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలను సులభంగా అందిపుచ్చుకోవచ్చని, రాజకీయంగా, సామాజికంగా మరింత బలంగా ఎదగవచ్చని తెలిపారు. తన దృష్టికి ఏ సమస్య తీసుకువచ్చినా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వలస బాటలో కష్టాలు పడి తెలంగాణకు చేరిన పద్మశాలి బిడ్డలం : జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న భావోద్వేగం అనంతరం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న మాట్లాడుతూ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. గతంలో బతుకుదెరువు కోసం తమ పూర్వీకులు బొంబాయి, అహ్మదాబాద్, సోలాపూర్, భీవండి, మలేగావ్ వంటి ప్రాంతాలకు వలస వెళ్లి ఎన్నో కష్టాలు, అవమానాలు పడ్డారని గుర్తుచేశారు. అక్కడ మిల్లుల్లో రేయింబవళ్లు కష్టపడి, కుటుంబాలను పోషించుకుంటూ, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరిగి తెలంగాణ గడ్డపైకి వచ్చి స్థిరపడ్డ ఘన చరిత్ర పద్మశాలీలదని ఆయన కన్నీరు పెట్టుకుంటూ వివరించారు. లక్షలాది మంది పద్మశాలీలు నేటికీ తెలంగాణలో చేనేతను నమ్ముకుని జీవిస్తున్నారని, అలాంటి సమాజాన్ని సంఘటితం చేయడానికే తాను తన జీవితాన్ని అంకితం చేశానని అన్నారు. దంతాలపల్లి పద్మశాలి సంఘ భవనం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రంఈ సందర్భంగా దంతాలపల్లి గ్రామ అధ్యక్షులతో పాటు శ్రీ చైతన్య పద్మశాలి సంఘం సభ్యులు కలిసి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. తాము నిర్మించుకుంటున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్ణంగా, నిధుల కొరతతో ఆగిపోయిందని, సంఘ భవన నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, తప్పకుండా తన వంతుసహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు,మండలాల, గ్రామాల కుల సభ్యులు పెద్ద ఎత్తున కుల పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# బీజేపీ దుర్మార్గపు చర్యలను ఖండించాలి

**తొలి సమయం, కామేపల్లి; సెప్టెంబర్, 01:**
రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక రాహుల్ గాంధీపై కక్ష సాధింపు ధోరణితో కేసులు నమోదు చేయడం బీజేపీ దుశ్చర్యలకు నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో రాహుల్ గాంధీపై నమోదైన కేసుకు నిరసనగా మంగళవారం కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా





వ్యవహరిస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాహుల్ గాంధీపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్లపల్లి శేషగిరిరావు, కాట్రాల వీరబాబు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన సన్మానం

### పీఏసీ చైర్మన్‌గా ఎన్నిక కావడం ఇల్లందుకు గర్వకారణం. మున్సిపల్ పాలకవర్గం.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 01:**
ఇల్లందు, తెలంగాణ శాసనసభ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా ఎన్నికైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం మంగళవారం ఘనంగా సన్మానించింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యంత కీలకమైన ప్రజా పద్దుల కమిటీకి చైర్మన్‌గా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్నిక కావడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, ఖర్చుల లెక్కలు, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతను పరిశీలించే కీలక కమిటీకి నాయకత్వం వహించే అవకాశం లభించడం ఇల్లందు నియోజకవర్గానికి గౌరవాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పదవి ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలకమైన బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు



అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వర్తిస్తానని చెప్పారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, జాఫర్, సైదుమియా, రాజు గౌడ్, నీలపు రమేష్, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పట్టణ అధ్యక్షులు సూర్యం, కాంగ్రెస్ నాయకులు పెండేలా హరికృష్ణ, పత్రె శ్రీనివాస్, శనిగారపు రమేష్, పందిళ్ల వెంకటేశ్వర్లు, ఉల్లంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సజావుగా బొగ్గు సరఫరా చేయాలి

దేశంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా సజావుగా జరిగేలా ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలు చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దేశంలోని 28 థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఆయా కేంద్రాలకు బొగ్గు సరఫరా చేసే సంస్థలు తక్షణమే స్పందించి కొరత ఏర్పడకుండా బొగ్గు రవాణాను పెంచాలని సూచించారు. సింగరేణి సంస్థ తనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎప్పటిలాగే తగినంత బొగ్గు అందించాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణి చైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును నిరంతరం సరఫరా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమీక్ష సమావేశంలో డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం తాడబోయిన శ్రీనివాస్తో పాటు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నుంచి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె.




వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు పాల్గొన్నారు.


# 200 కోట్ల వైపు ఇరుముడి దూకుడు

## ఇరుముడి కట్టు వీడగియో సాంగ్ విడుదల చేసిన మేకర్స్



మాస్ మహారాజా రవితేజకు మరో బ్లాక్‌బస్టర్ హిట్ దక్కింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన 'ఇరుముడి' సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి దూసుకెళ్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనతో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ మరో భారీ మైలురాయిని అందుకునే దిశగా పరుగులు పెడుతోంది. 'ఇరుముడి' సినిమాకు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌కు తాజా టికెట్ సేల్స్‌నే నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ద్వారా ఇప్పటివరకు ఈ సినిమా 70 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఒక ప్రాంతీయ సినిమా ఈ స్థాయిలో టికెట్లను విక్రయించడం అరుదైన విషయంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'ఇరుముడి' ఇప్పుడు రూ.200 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇకపోతే రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ కమర్షియల్ అంశాలతో పాటు కథకు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వడం 'ఇరుముడి' విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. దర్శకుడు శివ నిర్వాణ తనదైన శైలిలో కథను తెరకెక్కించడంతో ప్రేక్షకులు సినిమాతో కనెక్ట్ అవుతున్నారని చిత్ర బృందం భావిస్తోంది. రవితేజ తన పాత్రలో మాస్ ఎనర్జీతో పాటు భావోద్వేగాలను కూడా బలంగా పండించారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయని, ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్‌కు థియేటర్లలో మంచి స్పందన వస్తుంది.

అయ్యప్ప స్వామి భక్తి, తండ్రీ కూతుళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న కీలకమైన 'ఇరుముడి కట్టు' వీడియో సాంగ్‌ని మేకర్స్ ఘనంగా విడుదల చేశారు. 'కట్టు కట్టు ఇరుముడి కట్టు' అంటూ సాగే ఈ గీతం విడుదలైన వెంటనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాటకు అందించిన ట్యూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హై-వోల్టేజ్ భక్తి సంగీతం, అయ్యప్ప మాల ధారుల నృత్యాలు, 'స్వామియే శరణమయ్యప్ప' అనే నామస్మరణతో సాగుతున్న ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. పాటను వింటున్న సమయంలోనే భక్తిభావం కలిగేలా మ్యూజిక్‌ను కంపోజ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా మాలధారుల డ్యాన్స్ మూమెంట్స్, ఎనర్జిటిక్ బీట్స్ పాటకు మరింత జోష్‌ను తీసుకొచ్చాయి.





# రీఎంట్రీకి రెడీ అయిన రష్మిక మందన్న..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన అభిమానులకు ఒక బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఇటీవల 'మైసా' సినిమా షూటింగ్ సమయంలో గాయపడి, గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్న ఆమె త్వరలోనే మళ్లీ కెమెరా ముందుకు రాబోతున్నట్లు స్పష్టం చేశారు. 'మైసా' సెట్స్‌లో ప్రమాదవశాత్తు రష్మిక కుడి కాలు తుంటి భాగానికి దెబ్బతగిలింది. దీంతో డాక్టర్ల సూచనల మేరకు ఆమె బెడ్ రెస్ట్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. షూటింగ్‌లకు దూరంగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటూ వచ్చారు. తాను త్వరగా కోలుకుంటున్నానని, ఆరోగ్యం బాగుందని ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇచ్చారు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కొన్ని ప్రత్యేకమైన ఫొటోలను షేర్ చేస్తూ ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.

"త్వరలోనే సెట్స్‌లోకి వెళుతున్నాను.. కాకపోతే ఈ గ్యాప్‌లో గడిపిన ప్రశాంతమైన క్షణాలను ఎంతగానో మిస్ అవుతాను" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె షేర్ చేసిన పిక్స్‌లో పూజల్లో పాల్గొనడం, తన ప్రియమైన ఆత్మీయులతో సరదాగా గడపడం, పెంపుడు కుక్కతో ఆడుకోవడం, ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా గడిపిన క్షణాలు ఉన్నాయి. రష్మిక తిరిగి షూటింగ్‌కు సిద్ధమవుతున్నారనే వార్త తెలుసుకుని ఆమె అభిమానులు, నెటిజన్లు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కామెంట్స్ సెక్షన్‌లో ఆల్ ది బెస్ట్ చెప్తూ పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం రష్మిక లైనప్‌లో 'మైసా', 'రణబాలి' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు 'రాకా' అనే మరొక క్రేజీ సినిమాలో కూడా ఆమె నటించబోతున్నట్లు ఫిలిం నగర్ టాక్.

# కిరణ్ అబ్బవరం మూవీకి హతః టైటిల్



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దాదాపు 50 మంది కొత్తవాళ్లతో తెరకెక్కిన విలేజ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ' తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన కిరణ్.. ఇప్పుడు తన బ్యానర్ నుంచి రెండో ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. ఈ కొత్త సినిమాకు 'హతః' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'హతః' టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను మేకర్స్ చాలా విభిన్నంగా రూపొందించారు. వీడియో ప్రారంభంలో ఒక చీకటి వాతావరణం కనిపించగా.. ఆ తర్వాత కెమెరా ఒక డార్క్ బాక్స్ వైపు జూమ్ అవుతుంది. ఆ బాక్స్‌లో ఒక పిల్లి కనిపిస్తుంది. చివర్లో 'హతః' అనే టైటిల్‌ను రివీల్ చేశారు. అయితే అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఈజ్ ద క్యాట్ అలైవ్ ఆర్... అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచింది. పిల్లి బతికే ఉందా? లేదా? అనే ప్రశ్నతోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు. సినిమా కథ, జానర్, పాత్రలు వంటి విషయాలను ప్రస్తుతానికి పూర్తిగా రహస్యంగా ఉంచారు. 'హతః' గురించి మేకర్స్ చెబుతున్న మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని తరహా కథతో ఈ సినిమా రూపొందుతోందట. సాధారణ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, కొత్త జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌తో పాటు గ్లింప్స్, క్యాప్షన్‌లోనూ మిస్టరీని కొనసాగించడంతో అసలు సినిమా ఏ జానర్‌కు చెందింది? కథ ఏంటి? అనే ప్రశ్నలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఒక్క పిల్లిని ప్రధానంగా చూపిస్తూ టైటిల్‌ను ప్రకటించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. 'తిమ్మరాజుపల్లి టీవీ' తర్వాత కిరణ్ అబ్బవరం నిర్మాణంలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. కిరణ్ అబ్బవరం, పౌర్ణమి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాకు అనుష్ గోరాక్ రచన, దర్శకత్వంతో పాటు సినిమాటోగ్రఫీ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలో కుష్బు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంపీ, తనూజ పుట్టస్వామి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జెసిన్ జార్జ్ సంగీతం అందిస్తుండగా, అఖిల్ చక్రవర్తి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 'హతః' చిత్రానికి సంబంధించిన షూటింగ్, కథ, పాత్రలు, విడుదల తేదీ వంటి వివరాలను మేకర్స్ సస్పెన్స్‌లోనే ఉంచారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# విడుదలకు రెడీ అవుతున్న సర్దార్-2

కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'సర్దార్ 2' ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా.. గతంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'సర్దార్' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోంది. మొదటి భాగంలో ఏజెంట్‌గా కార్తీ చేసిన యాక్షన్, డిఫరెంట్ గెటప్‌లు ప్రేక్షకులను మెప్పించడంతో.. సీక్వెల్‌పై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా 'సర్దార్ 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్డేట్ ఇచ్చారు. సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ట్రైలర్, ఆడియోను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో కార్తీ అభిమానుల్లో సందడి మొదలైంది. 'సర్దార్ 2'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంది. ఇప్పుడు తెలుగు ట్రైలర్ విడుదల కానుండటంతో సినిమాకు సంబంధించిన కథ, కార్తీ పాత్ర, యాక్షన్ సన్నివేశాలు, విలన్ క్యారెక్టర్‌పై మరింత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ముఖ్యంగా మొదటి భాగంలో కార్తీ ఏజెంట్ పాత్రకు మంచి స్పందన రావడంతో.. రెండో భాగంలో ఆ పాత్రను దర్శకుడు ఏ స్థాయిలో చూపించారనే విషయంపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై బజ్ మరింత పెరుగుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'సర్దార్'లో కార్తీ విభిన్న గెటప్‌లలో కనిపిస్తూ




ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఏజెంట్ పాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు అదే పాత్రను కొనసాగిస్తూ 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సీక్వెల్‌లో కథ మరింత విస్తృతంగా ఉండబోతుందని, యాక్షన్‌తో పాటు స్పై థ్రిల్లర్ అంశాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రలో విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య నటిస్తున్నారు. ఆయనకు ఉన్న ప్రత్యేకమైన నటన శైలికి తగ్గట్టుగా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం.కార్తీ, ఎస్‌జే సూర్య మధ్య జరిగే పోరాటం సినిమాకు కీలకంగా ఉండబోతుందని టాక్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ట్రైలర్‌లో విలన్ పాత్రను ఎంతవరకు రివీల్ చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.'సర్దార్ 2'లో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కార్తీతో ఆమె కాంబినేషన్ సినిమాకు మరో ఆకర్షణగా నిలవనుంది. యాక్షన్, థ్రిల్లర్ అంశాలతో పాటు సినిమాలో ఎమోషనల్, కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. 'సర్దార్ 2' చిత్రాన్ని 2026 సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# క్యాన్సర్ పుకార్లను తోసిపుచ్చిన నటి ప్రేమ

దక్షిణాది సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సీనియర్ నటి ప్రేమ.. తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన పలు రూమర్లకు తాజాగా చెక్ పెట్టారు. ముఖ్యంగా తనకు క్యాన్సర్ వచ్చిందంటూ గతంలో జరిగిన ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో తన రెండో వివాహంపై వస్తున్న వార్తలపైనా ఆమె ఆసక్తికరంగా స్పందించారు. జీవితాంతం తనకు తోడుగా ఉండే సరైన వ్యక్తి దొరికితే వయసుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. కాగా, తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ.. వెంకటేష్ సరసన నటించిన 'ధర్మచక్రం', కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవి' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. గతంలో తనకు క్యాన్సర్ సోకిందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి రావడంపై ప్రేమ తీవ్రంగా స్పందించారు. తాను న్యూజిలాండ్‌కు స్నేహితురాలిని కలవడానికి వెళ్లిన సమయంలో ఈ పుకార్లు వ్యాపించాయని తెలిపారు.క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సోనాలి బింద్రే, మమతా మోహన్‌దాస్, గౌతమి వంటి నటీమణులను ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే తనకు మాత్రం అలాంటి అనారోగ్య సమస్య ఏదీ లేదని స్పష్టం చేశారు. దేవుడి దయతో తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు. తన గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రావడం బాధ కలిగించిందని చెప్పిన ప్రేమ.. ఆ సమయంలో తల్లిదండ్రుల అండ తనకు ఎంతో మానసిక బలాన్ని ఇచ్చిందని వెల్లడించారు. ప్రేమ వ్యక్తిగత జీవితంలో 2006లో వ్యాపారవేత్త జీవన్ అప్పాచ్చును వివాహం చేసుకున్నారు. అయితే కుటుంబ విభేదాల కారణంగా 2016లో వీరిద్దరూ



చట్టబద్ధంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రేమ ఒంటరిగా ఉంటున్నారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ వార్తలు రావడంతో ఈ అంశంపై కూడా ఆమె స్పందించారు. పెళ్లి అనేది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని స్పష్టం చేశారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...